క్లుప్తంగా

ఘనంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న మహిళలు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ 5వ డివిజన్‌లోని ఇంద్రాహిల్స్ కాలనీలో గురువారం స్వామి వెంకటేశ్ ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో కాలనీ మార్మోగింది. పూజలో మహిళలతో పాటు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, అయ్యప్ప స్వాములు, గురుస్వాములు, 5వ డివిజన్ కార్పొరేటర్ బోయపల్లి దీపిక పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత



బాధితుడికి చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ

కడ్తాల్: మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామానికి చెందిన క్యాతీక మధుకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి రూ.38 వేలు మంజూర య్యాయి. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితుడికి చెక్కును జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సేవ్యానాయక్, ఉప సర్పంచ్ పాండు, నాయకులు మహేశ్, పాండు, కిషన్, శ్రీకాంత్, రాజు ఉన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం



సత్తయ్యను సన్మానిస్తున్న చైర్మన్లు

తుర్కయంజాల్: డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన కొత్తకుర్మ సత్తయ్యను ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని పలు సహకార సంఘాల చైర్మన్‌లు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దండు మైలారం, ఉప్పరిగూడ, పొల్కంపల్లి, ఎంపీ పటేల్‌గూడ, మంచాల సహకార సంఘాల చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, పుల్లారెడ్డిలు ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సహకార సంఘాల అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



అభినందనలు తెలుపుతున్న మనోజ్

ఇబ్రహీంపట్నం రూరల్: చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానందను ఇబ్రహీంపట్నం మాలమహానాడు నాయకులు కలిశారు. నగరంలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

గ్యారంటీలను అమలు చేస్తాం

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్

తలకొండపల్లి: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతీ నెల రూ. 2500, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్‌ల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద పతి ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15000, వ్యవసాయ కూలీలకు రూ. 12000, గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు, రూ. లక్షలు, ఉద్యకారులకు 250 చ.గ. ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత పథకం కింద రూ. 4000 ప్రతి నెల పింఛన్, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమాను అమలు చేస్తామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 10 లక్షల వైద్య సాయాన్ని అమలు చేశామన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామానికి చెందిన గౌని ముత్యాలుగౌడ్ గురువారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను పోలెపల్లి ఎంపీటీసీ సభ్యులు కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్‌రాం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశాలంటే చులకనా?

- సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ అసిస్టెంట్ డీఎం సరస్వతి

ఇబ్రహీంపట్నం: మండల సర్వసభ్య సమావేశాలకు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎందుకు డుమ్మా కొడుతున్నారని పలువురు సభ్యులు ఏడీఎంను నిలదీశారు. ఎంపీపీ కృపేశ్ అధ్యక్షతన గురువారం ఇబ్రహీంపట్నం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ డిపో ఇక్కడే ఉన్నా సర్వసభ్య సమావేశాలకు డిపో మేనేజర్ ఎందుకు గైర్హాజరవుతున్నారని ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డుమ్మా కొట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఎంపీడీఓ వెంకటమ్మను వారు అడిగారు. గైర్హాజరవుతున్న అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదుల చేస్తున్నట్లు ఎంపీడీఓ వివరణ ఇచ్చారు. డీఎంలు తరుచు మారుతుండటంతో ఈ పరిస్థితి ఎదురతున్నట్లు జెడ్పీటీసీ భూపతిగాళ్ళ మహిపాల్ పేర్కొన్నారు. గత సమావేశానికి డిపో మేనేజర్ హాజరైనట్లు అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి వెల్లడించారు. నా స్వగ్రామైన పోచారం బస్సుబంద్ పడితే ఎలా అని ఎంపీపీ ప్రశ్నించారు. పొల్కంపల్లి గ్రామానికి ఉదయం, సాయంత్రం వెళల్లో బస్సులను నడిపించాలని ఎంపీటీసీ సిహెచ్ మంగ కోరారు. కోవిడ్‌కు ముందు ఏ విధంగా బస్సు సౌకర్యాలు గ్రామాలకు, పట్టణాలకు ఉన్నాయో అలాగే ఇప్పుడు కూడా నడిపించాలని వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి వాదనకు దిగారు. మీ ప్రతిపాదనలను స్వీకరించి కొత్త బస్సులు వస్తే తప్పక ఆయా గ్రామాలకు బస్సులను యథావిధిగా పునరుద్ధరిస్తామని అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి చెప్పారు. రేషన్‌కార్డుల్లో పేర్లను తొలగించడంతో పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఎంపీపీ కృపేశ్ సభ దృష్టికి తెచ్చారు. ఈ విషయం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ స్పందిస్తూ రేషన్ కార్డుల విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. కొత్తగా రోడ్లు వేస్తుండడంతో మిషన్ భగీరథ పైపులైన్లు, ఇంటి నల్లాల కనెక్షన్లు తెగిపోతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కట్ అయిన పైపులైన్లు సరిచేస్తామని మిషన్ భగీరథ అధికారి సభకు తెలిపారు. హార్టికల్చర్ ద్వారా అందిస్తున్న సబ్సిడీలపై గ్రామాల్లో స మావేశాలు పెట్టి రైతులకు అవగాహన కల్పించాలని జెడ్పీటీసీ మహిపాల్ కోరారు. కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, 60 శాతం వికలాంగత్వం ఉన్నా పింఛన్ ఇవ్వడం లేదని..అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని ఎంపీపీ డిమాండ్ చేశా రు. పింఛన్ల సైట్ ఇంకా ఓపెన్ కాలేదని ఎంపీఓ లక్‌పతి నాయక్ తెలిపారు. సబ్‌డివిజన్ పరిధిలో ఆదిభట్లకు ప్రత్యేక విద్యుత్ ఏఈని నియమించినట్లు ఇబ్రహీంపట్నం ఏఈ శ్రీనివాస్‌రావు తెలియజేశారు.

సర్పంచులందరికీ కృతజ్ఞతలు

పదవి కాలం దగ్గర పడుతున్నందున సర్పంచ్‌లకు ఇది ఆఖరి సర్వసభ్య సమావేశం కావొచ్చు.. గడిచిన ఐదు సంవత్సరాల్లో అందరిని సమానంగా చూశాం. కొన్ని పనులు మాతో కాకపోవచ్చు అయినా ఒక కుటుంబసభ్యుల మాదిరిగానే మెలిగాం. అందుకు ప్రత్యేక ధన్యావాదాలని జెడ్పీటీసీ మహిపాల్ తెలిపారు. ఎంపీడీఓ వెంకటమ్మ, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, పీఆర్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, మండల ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఇరిగేషన్ డీఈతోపాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో లబ్ధి



కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు

మంచాల: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచాల ఎస్సై రవినాయక్, వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ కుకుడాల వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని జాపాల గ్రామంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం, రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. 52 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో ఐదు మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం నగరానికి తరలించారు. అలాగే 38 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వైద్య శిబిరాలు మండలంలోని చాలా గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు నిర్వహించడమే కాకుండా కంటి అద్దాలు కూడా అందిస్తున్నామన్నారు. ప్రధానంగా గ్రామాల్లో యువత చైతన్యం కావాలన్నారు. వీఆర్‌వన్ ఫౌండేషన్ గ్రామీణ పేద ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జాపాల సర్పంచ్ నాహీదా బేగం, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లప్ప, సంస్థ సభ్యులు ఆశ్వల బాలరాజు, ఎం.ఎస్.రెడ్డి, నాయకులు ప్రేమాకర్‌రెడ్డి, సంజీవ, జెనిగె వెంకటేశ్, మల్లేష్, వీరేశ్, మహేష్ గౌడ్, మంతని పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌కు శుభాకాంక్షలు



స్పీకర్ ప్రసాద్‌కుమార్

తలకొండపల్లి: నూతన అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కుమార్‌కు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. ఏకగ్రీవంగా అసెంబ్లీ సభాపతిగా ఎన్నికైన ప్రసాద్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాసనసభ వ్యవస్థలో ఉన్నతస్థానానికి ఎదిగిన ప్రసాద్‌కుమార్ ఆ స్థానానికి మరింత గౌరవం వచ్చేలా సభను నిర్వహిస్తారని ప్రభాకర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ నేతలను కలిసిన అనిల్



ఢిల్లీలో బీసీ నేతలను కలుసుకున్న అనిల్

తలకొండపల్లి: ఢిల్లీలో బీసీ నేతలను మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జాతీయ స్థాయి నాయకులైన ఉద్యమ నేత తల్లోజు ఆచారి, ఫైర్‌బ్రాండ్ రఘునందన్‌రావు, బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, హైకోర్టు న్యాయవాది జగన్‌లను అనిల్ ఢిల్లీలో కలుసుకున్నారు. హాలో బీసీ–చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ఆధ్వర్యంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఫార్మాసిటీ రద్దును స్వాగతిస్తున్నాం

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్‌రెడ్డి



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: సీఎం రేవంత్‌రెడ్డి ఫార్మాసిటీ రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ఎం రామకృష్ణారెడ్డిలు తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని షాపనరహరి స్మారక కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం జిల్లాలో 18 వేల ఎకరాల భూమిని ఫార్మాసిటీ ఏర్పాటుకు కారుచౌకగా తీసుకుందన్నారు. కాలుష్య కారక ఫార్మాసిటీ నిర్మాణానికి వ్యతిరేకంగా పలు పోరాటలు సంఘం ఆధ్వర్యంలో చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫార్మాను రద్దు చేసి మెగా టౌన్‌షిప్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడాన్ని తాము హర్షిస్తున్నామన్నారు. బాధిత రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. యాచారం మండలంలోని నందివనపర్తి, సింగారం, తాటిపర్తి గ్రామాల్లో రైతుల సాగులో ఉన్న 1400 ఎకరాల భూమిని భూసేకరణ నుంచి మినహాయించి '37 ఈ' ప్రకారం పట్టా సరిఫికేట్లు మంజూరు చేయాలన్నారు. అలాగే జిల్లాలో పేదలకు ఇచ్చిన భూములు వివిధ దశల్లో ఉన్నాయని, ఆ సేకరణను నిలిపివేసి భూములపై రైతులకు హక్కు కల్పించి, పాస్ పుస్తకాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

చిన్నారుల వైద్యానికి సాయం



సాయం అందిస్తున్న బాల్యమిత్రులు

ఆమనగల్లు: కలిసి చదువుకున్న మిత్రుడి కుమార్తెల వైద్య ఖర్చుల నిమిత్తం తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. ఆమనగల్లు పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాలలో 1998–99 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థి అయిన రవి ఇద్దరు కుమార్తెల్లో ఒకరికి చెవిటి మరొకరు మూగవారు కావడంతో వారి చికిత్స నిమిత్తం ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు గురువారం రవి కుటుంబ సభ్యులకు రూ.36,800 ఆర్థికసాయం చేశారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఎంపీపీ కొప్పు సుకన్య



దివ్యాంగులను సత్కరించిన సుకన్య

యాచారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తానని ఎంపీపీ కొప్పు సుకన్య పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులను కుటుంబాల్లోని వ్యక్తులు చిన్నచూపు చూడవద్దని సూచించారు. వారి ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణించే స్తతా ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలను వారికి సక్రమంగా అందేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరయ్యే నిధుల్లో వారికే అందజేసేలా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

షాద్‌నగర్ రూరల్: ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఉష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగుతుందని వివరించారు.

ప్రజలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే సబితారెడ్డి



సభలో ప్రసంగిస్తున్న సబితారెడ్డి

మీర్‌పేట: అభివృద్ధికి పట్టం కట్టి మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే సబితారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం సాయంత్రం జిల్లెలగూడ ఎస్‌వైఆర్ గార్డెన్స్‌లో జరిగిన కృతజ్ఞత సభకు సబితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆడబిడ్డగా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, భవిష్యత్ జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. అనంతరం సబితారెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మేయర్ దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, మీర్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు



జిల్లెలగూడలోని వేంకటేశ్వర స్వామి ఆలయం

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడలోని మత్స్యావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు మార్గశిరమాస ధనుర్మాస ఉత్సవాలు జరుపుతున్నట్లు ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలతో పాటు 23వ తేదీన వైకుంఠ ఏకాదశి, జనవరి 11న కూడార్ మహోత్సవం, 14వ తేదీన శ్రీ గోదా రంగనాథుల కల్యాణోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని, అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక కృషి చేయాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామాల్లో సమస్యలను గుర్తించి, సమస్యల పరిష్కార దిశగా ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. ఎంపీడీఓ రామకృష్ణ, మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పనులు ముమ్మరం చేయండి

- ఎంపీఓ మధుసూదనాచారి



నర్సరీ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీఓ మధుసూదనాచారి, సర్పంచ్

కడ్తాల్: రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణకు హరితహారంలో భాగంగా నర్సరీల్లో మొక్కల పెంపకానికి పనులు ముమ్మరంగా చేపట్టినట్లు ఎంపీఓ మధుసూదనాచారి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మొక్కల పెంపకానికి నర్సరీ ఏర్పాటుకు గురువారం స్థానిక సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి ఆయన పలు స్థలాలను పరిశీలించారు. మొక్కల పెంపకానికి స్థానిక పల్లె ప్రకృతి వనం అనుకూలంగా ఉందని ఎంపీఓ తెలిపారు. పనులు ముమ్మరంగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌కు ఎంపీఓ సూచించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ.. రానున్న హరితహారానికి మండల కేంద్రంలో ఏర్పాటు చేసే నర్సరీలో 11 వేల మొక్కలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం నుంచి సూచనలు అందాయని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో కూడా నర్సరీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. ఆయా గ్రామ పంచాయతీ పాలకమండళ్లు సమావేశాలు నిర్వహించుకుని, ఏయే మొక్కలు నాటాల్లో ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాఘవేందర్, నాయకులు రాంచంద్రయ్య, దేవేందర్‌గౌడ్, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

ప్రజాపాలన విజయవంతంగా సాగాలి



శ్రీవారిని దర్శించుకున్న నర్సింహారెడ్డి, బృందం సభ్యులు

చిలుక నర్సింహారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్ : రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో జనరంజక పాలన విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర టీఎస్జీఓఎస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు చిలుక నర్సింహారెడ్డి ఆయన బృందం తిరుమల వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతులకు చేయూతనందిస్తూ, ఉద్యోగులతో స్నేహభావంతో మెలగాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

మంత్రులకు శుభాకాంక్షలు

ఇబ్రహీంపట్నం: మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహలను గురువారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మల్‌రెడ్డి



రాజనర్సింహ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

శరవేగంగా రోడ్డు నిర్మాణం

- హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు, స్థానికులు



బీటీ రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం

మహేశ్వరం: మన్సాన్‌పల్లి–కోళ్లపడకల్ రోడ్డు వయా ఘట్టుపల్లి బీటీ డబుల్ రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సబితారెడ్డి ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం నుంచి సుమారు రూ.15.20 కోట్ల నిధులు తీసుకొచ్చి శంకుస్థాపన చేశారు. మన్సాన్‌పల్లి, ఘట్టుపల్లి, ఆకన్‌పల్లి, కోళ్లపడకల్ పీడబ్ల్యూ రోడ్డు వరకు వెడల్పు కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు రోడ్డు విస్తరణ కోసం భూములిచ్చేందుకు రైతులను ఒప్పించారు. రోడ్డు మధ్యలో వర్షం నీరు వెళ్లడానికి కల్వర్టులను కూడా నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంతో పొరండ్ల, కోళ్లపడకల్, ఆకన్‌పల్లి, ఘట్టుపల్లి, ఘట్టుపల్లి తండా, మన్సాన్‌పల్లి గ్రామాల ప్రజల కష్టాలు తీరనున్నాయి. రోడ్డు నిర్మాణంతో ఘట్టుపల్లి, ఆకన్‌పల్లి, కోళ్లపడకల్ గ్రామాల సర్పంచ్‌లు కొరుపోలు ప్రభాకర్‌రెడ్డి, యాదయ్య, నారాయణరెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కృషి, పట్టుదలతో విజయం సాధ్యం

డాక్టర్ సజ్జల జగదీశ్వర్



పాఠశాల వ్యవస్థాపకులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థుల్లో ఏదైనా సాధించాలనే కృషి, పట్టుదల ఉంటేనేవిజయం సాధ్యమని డాక్టర్ సజ్జలజగదీశ్వర్ అన్నారు. గురువారం కిషన్‌నగర్ శివారులోని ఇండియన్ హైట్స్ పాఠశాల వ్యవస్థాపకుడు సజ్జల దాక్షాయనీ, సజ్జలభువనేశ్వర్ ఆధ్వర్యంలో పాఠశాల వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సజ్జలజగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వినయంతో కూడిన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. నేటి బాలలే భావి భారత పౌరులని, ప్రతి విద్యార్థి ఉన్నత విద్యావంతులుగా ఎదిగి నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. చిన్నారులు బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్థితప్రజ్ఞులు కావాలని సజ్జల భువనేశ్వర్ పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, డైరెక్టర్లు మహేశ్వర్ పాల్గొన్నారు.